ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

- డీఎస్పీ సత్యనారాయణ

విశాలాంధ్ర - పరవాడ: ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి, వాటిని సంరక్షించాలని డీఎస్పీ కె.వి.సత్యన్నారాయణ సూచించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఫార్మసిటీలోని డీఎస్పీ కార్యాలయం పక్కన విశాఖ ఫార్మాసిటీ యాజమాన్యం మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టింది. డీఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవుల మనుగడకు మొక్కలు ఎంతో ఉపయోగపడ తాయన్నారు. మొక్కలు ఉంటేనే జీవకోటి మనుగడ సాధ్యమవు తుందన్నారు. దినదినం చెట్లను నరికి వేసి వృక్ష సంపదను నాశనం చేయడం ద్వారా ఎన్నో సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి ముందు తరాలకు బాసటగా నిలవాల న్నారు. మొక్కల ఆవశ్యకతపై ప్రజలకు తెలియజేసి వాటిని సంరక్షణ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. విశాఖ ఫార్మాసిటీ డీజీఎం హెచ్ఆర్ అండ్ అడ్మిన్ గిరిధర్‌రావు బక్షి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సంస్థ ఉద్యోగులు, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

పీలా, గొంతినలకు ఘన సత్కారం

విశాలాంధ్ర - కశింకోట: అనకాపల్లి నియోజకవర్గం కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా కొణతాల రామ కృష్ణని, ఎంపీ అభ్యర్థిగా సీఎం రమేష్‌ను అత్యధిక మెజార్టీతో విజయం సాధించడంలో ప్రత్యేక పాత్ర పోషించిన అనకాపల్లి టీడీపీ ఇన్‌చార్జ్ మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్య నారాయణను, రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి గొంతిన శ్రీనివాసరావును శాలువాతో సత్కరించి అభిన ందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వేగి గోపికృష్ణ, మాజీ డిసిసిబి డైరెక్టర్ సిద్ధిరెడ్డి శ్రీను, జనసేన నాయకులు గల్లా కొండలరావు, మండల టీడీపీ నాయకులు గొంతిన చిరంజీవి, అచ్చర్ల టీడీపీ అధ్యక్షులు నైనాంశెట్టి రమణారావు, తాళ్లపాలెం టీడీపీ అధ్యక్షులు ఉల్లింగల రమేష్, మాజీ సర్పంచులు బుదిరెడ్డి గంగయ్య, అందే సన్యాసిరావు, సిద్ధి రెడ్డి సూర్యనారాయణ, సిద్ధిరెడ్డి శ్రీను, కర్రి దురుగునాయుడు, మండల టీడీపీ అధికార ప్రతినిధి జెర్రిపోతుల నూకు నాయుడు, తిర్రి చిరంజీవి, బద్ది గోవింద, పాల సంఘం అధ్యక్షుడు తురకలపూడి రాజు, ఎస్ఎం నాయుడు, కోర్ కమిటీ సభ్యులు తెరపల్లి శ్రీను, కలగా నాయుడు, బుదిరెడ్డి రామారావు, తూరుబిల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావును కలిసి అభినందనలు తెలిపారు.

కాంశీపురంలో బండారు గెలుపు విజయోత్సవాలు

విశాలాంధ్ర - దేవరాపల్లి: సార్వత్రిక ఎన్నికల్లో మాడుగుల నియోజకవర్గం నుంచి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా బండారు సత్యనారాయణమూర్తి తెలుగుదేశం పార్టీ నుంచి గెలుపొందిన సందర్భంగా విజయోత్సవాలు నిర్వ హించారు. దేవరాపల్లి మండల గ్రామా ల్లో నాయకులు, యువతి యువ కులను, ప్రజలను, కార్యకర్తలను కలిసి కాశీపురం గ్రామంలో శ్రీ నూకబింకా అమ్మవారిని దర్శించుకుని తర్వాత తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడు చిటిమిరెడ్డి సూర్యనారాయణ ఆధ్వర్యంలో అదే గ్రామంలో పార్టీ కార్యాలయంలో విజయోత్సవంలో భాగంగా కేక్ కట్ చేసి తమకు ఈ గెలుపు అందించిన కూటమి సభ్యులు అందిరికీ ధన్యావాదాలు తెలియజేశారు. మాడుగుల నియోజకవర్గంలో నాలుగు మండలాల ప్రజలకు అందుబాటులో ఉంటానని ఏ సమస్య అయినా ముందుండి పరిష్కారిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, టీడీపీ కార్యకర్తలు, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ముగిసిన సమ్మర్ క్యాంప్

విశాలాంధ్ర - వి.మాడుగుల: మాడుగుల శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం కార్యక్రమాల్లో భాగంగా కథలు, కథనాలు, ఇంగ్లీషు, డ్రాయింగ్, క్రాఫ్ట్ వంటి వాటిలో పాల్గొన్న విద్యార్థులకు గ్రంథాలయ అధికారి యడ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సర్పంచ్ యడ్ల కళావతి, మాజీ సర్పంచ్ దంగేటి సూర్యారావు, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు శ్రీనాథు శ్రీనివాసరావు చేతులు మీదుగా బహుమతులు అందించారు. అనంతరం పెద్దలు మాట్లాడుతూ విద్యార్థులు తప్పనిసరిగా గ్రంథాలయంనకు వచ్చి పుస్తకాలు చదవడం ద్వారా విజ్ఞానం పొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ జవ్వాది వరహాలు, పంచాయతీ కార్యదర్శి సిహెచ్.నాయుడు, రాఖీ శ్రీను, డి.రామచంద్రరావుతో పాటు వీనస్ కోచింగ్ ఇన్స్టిట్యూట్ కరస్పాండెంట్ తాళపు రెడ్డి నాగచంద్ర, ఇనిస్ట్యూట్ విద్యార్థులు, సిబ్బంది మంగ పాల్గొన్నారు.

కూటమి నాయకుల సంబరాలు

విశాలాంధ్ర - పాయకరావుపేట: కూటమి అభ్యర్థి వంగలపూడి అనిత అఖండ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలవడంతో నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. ఎమ్మెల్యేగా వంగలపూడి అనిత గెలుపుకు కృషి చేసినందుకు ఒకరికొకరు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను, జనసేన నాయకులు తోట నగేష్, కంకిపాటి వెంకటేశ్వరరావు, బొంది కాశీ విశ్వనాథ్, మల్లపురెడ్డి రమాకుమారి, ఆచంట దొర, జగ్గన్న దొర, నారపరెడ్డి పద్మావతి, దేవాది మంగాదేవి, వేములపూడి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

బండారును కలిసిన నాయకులు

విశాలాంధ్ర - పరవాడ: మాడుగుల ఎమ్మెల్యేగా గెలుపొందిన బండారు సత్యనారాయణమూర్తిని నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ఉదయం మర్యాదపూర్వకంగా కలిసారు. బీజేపీ నాయకుడు గండి నమో, టీడీపీ నాయకులు వేచలపు సత్యం, గండి మహేష్ తదితరులు వెన్నెలపాలెంలోని ఆయన నివాసంలో బండారును కలిసారు. ఈ సంధర్భంగా పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డి నాయుడు(మెకానిక్), వెదురుపర్తి కుమార్, రాజు, సాయి పాల్గొన్నారు.

చోడమాంబికను దర్శించుకున్న సుందరపు

విశాలాంధ్ర - అచ్యుతాపురం: మండల కేంద్రమైన అచ్యుతా పురంనకు కూతవేటు దూరంలో చోడపల్లిలో వెలసియున్న శ్రీ శ్రీ చోడమాంబిక అమ్మవారిని యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ శు క్రవారం దర్శించుకున్నారు. ఎన్డీఏ కూటమిలో జనసేన పార్టీ అభ్యర్థిగా బరిలో నిలిచి విజయఢంకా మోగించిన సుందరపు విజయ్ కుమార్ చోడమాంబిక అమ్మవారు ఆశీస్సులు అందుకు న్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరం

విశాలాంధ్ర - పాయకరావుపేట: పాయకరావుపేట శాఖా గ్రంథాలయంలో గత నెల 15 వ తేదీన ప్రారంభమైన విద్యార్థుల వేసవి విజ్ఞాన శిబిరం వేడుకలు శుక్రవారంతో ఘనంగా ముగిశాయి. తెలుగు ఉపాధ్యాయుడు ఎన్.వి.ఎస్.ఆచార్యులు అధ్యక్షతన జరిగిన ముగింపు వేడుకలకు ముఖ్య అతిథులుగా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డి.ఎస్.భవాని హాజరయ్యారు. ఈ సందర్భంగా భవాని మాట్లాడుతూ గ్రంథాలయాల పట్ల గ్రామాలు, పట్టణాలలో అవగాహన కల్పించే వివిధ కార్యక్రమాలు చేపట్టడం అభినందనీ యమని అన్నారు. వేసవి సెలవులను పురస్కరించుకుని గ్రంథాలయంలో చేపడుతున్న వివిధ కార్యక్రమాలు సత్ఫలితాలు ఇస్తున్నాయని, విద్యార్థులు కథలు చదవడం పట్ల ఆసక్తి కనబరుస్తున్నారని అన్నారు. రిసోర్స్ పర్సన్ సీతారామయ్య మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, వాటిని సద్వినియోగం చేసుకుంటూ మేధోశక్తిని పెంపొందించుకోవాలన్నారు. పుస్తక పఠనం, స్పోకెన్ ఇంగ్లీషు, కుట్లు, అల్లికలు, పద్యపఠనం, చదరంగం, కథల పోటీలు, వ్యాసరచన, వక్తృత్వం వంటి పోటీలను రిసోర్స్ పర్సన్‌ల పర్యవేక్షణలో నిర్వహించారని తెలిపారు. జాతీయ, అంతర్జాతీయ నాయకుల చరిత్రలు, మ్యాగజైన్, పోటీపరీక్షల పుస్తకాలను సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయాధికారి వామాల లక్ష్మణరావు అన్నారు. ఈ వేసవి శిబిరం వేడుకలలో విద్యార్థులకు పలు అంశాలపై శిక్షణ ఇచ్చిన రిసోర్స్ పర్సన్ లు ఎస్.సీతారామమూర్తి, వై.అచ్యుతరావు, ఎన్.టి. సీతారామమూర్తి లను గ్రంథాలయ సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలలో గెలుపొందిన చిన్నారులకు ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు ఆర్.వి.రత్నం, యోగా టీచర్ ప్రసాద్, పాఠకులు సూర్యనారాయణ, తాళ్ళరావు తదితరులు పాల్గొన్నారు.

చీడికాడ: మండల కేంద్రంలోని గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిణి ఎంఎస్-ఎల్ జోగేశ్వరి ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సంద ర్భంగా విద్యార్థులకు లెమన్ స్పూన్, డ్రాయింగ్, మ్యూజికల్ చైర్, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఆటలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘం మాజీ ఉపాధ్యక్షుడు వెచలపు సత్యం, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కశింకోట: తాళ్లపాలెం శాఖా గ్రంథాలయంలో మే 15 నుండి జూన్ 7 వరకు జరిగిన వేసవి విజ్ఞాన శిబిరాలు ముగింపు సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నర్సంగబిల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.సురేష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి గ్రంథాలయాలను ఉపయోగించుకుంటే మంచి భవిష్యత్తును పొందవచ్చు అన్నారు.

విశ్రాంత గ్రంథాలయ అధికారి జి.మురళీకృష్ణ మాట్లాడుతూ గ్రంథాలయంలో అనేక విషయాలకు సంబంధించిన పుస్తకాలు ఉంటాయని, ప్రతి విద్యార్థి గ్రంథాలయంలో సభ్యులుగా చేరి, పుస్తకాలను చదవాలని తద్వారా విజ్ఞానాన్ని పొందవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ వెటర్నరీ అధికారిణి సిహెచ్.కరుణశ్రీ, అచ్చర్ల సచివాలయం కార్యదర్శి ఎం.మహేష్, ఉపాధ్యాయులు కె.మహాలక్ష్మి నాయుడు, పాఠకులు సి.హెచ్.భాస్కర రావు, యు. రమణబాబు తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వేసవి విజ్ఞాన శిబిరాలలో ప్రతి రోజు విద్యార్థులకు కథలు చెప్పుట, విద్యార్థులచే కథలు చెప్పించుట, చదివించుట జరిగిందని, చిత్రలేఖనం, వ్యాసరచన, ఆటల పోటీలు నిర్వహించామని గ్రంథాలయాధికారి కె.జగన్నాథం అన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.

యలమంచిలి: యలమంచిలి శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు కార్యక్రమం శాఖా గ్రంథాలయాధికారి వి. ఆనంద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పౌరసేవా సంఘం అధ్యక్షులు పూల్లా వెంకట్రావు అధ్యక్షతన జరిగింది. వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి స్వర్గీయ రిటైర్డ్ కలెక్టర్ ఐఏఎస్ రావు పేరున వారి కుమార్తె అనూరాధ (పదివేలు విలువ గల బహుమతులు) అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయసులోనే విజ్ఞానాన్ని పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. శిక్షణ ఇచ్చిన వై.అప్పారావు, కె.దుర్గారావులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ వైస్ ప్రిన్సిపాల్ ఆదారి పూరీ జగన్నాథ్, కె.పాపారావు, సన్యాసి బాబు, షేక్ అబ్దుల్లా, సూరిబాబు, గ్రంథాలయం సిబ్బంది కె.నాగరాజేశ్వరి, ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉద్యోగులు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

పాతబజారులో మిఠాయిల పంపిణీ

విశాలాంధ్ర - యలమంచిలి: జనసేన పార్టీ ఎమ్మెల్యేగా సుందరపు విజయకుమార్ గెలుపొందిన సందర్భంగా నియోజకవర్గ జనసేన పార్టీ, కోర్ కమిటీ మెంబర్ గుర్రాల శేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం యలమంచిలి పాత బజార్‌లో మిఠాయిలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన నియో జక వర్గానికి మంచి రోజులు వచ్చాయని అన్నారు. 2010లో సుందరపు విజయకుమార్ రాజకీయ ప్రవేశం చేశారని, 14 ఏళ్ల నిరీక్షణ తర్వాత అద్భుతమైన మెజార్టీతో గెలుపొందారని, ఈ మెజార్టీ ఇప్పటి వరకు ఎవరు కూడా సాధించలేరని అన్నారు. 2010 నుంచి ఆయన ఎప్పుడు ప్రజలతో ఉంటూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ వాటిని పరిష్కరించే విధంగా కృషి చేసే వారిని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి స్టేట్ కౌన్సిల్ నెంబర్ గుర్రాల నగేష్, స్థానిక వ్యాపారులు పాల్గొన్నారు.

ఈవీఎంలు టాంపరింగ్ చేశారు

ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థి వడ్లమూడి కృష్ణ స్వరూప్

విశాలాంధ్ర - పాయకరావుపేట: పాయకరావుపేట ఎమ్మెల్యే వంగలపూడి అనిత, అనకాపల్లి ఎంపీ సీఎం రమేష్‌ల గెలుపు వెనుక ఈవీఎంలు టాంపరింగ్ జరిగి ఉంటుందని దళిత బహుజన పార్టీ అసెంబ్లీ, ఎంపీ అభ్యర్థి వడ్లమూరి కృష్ణ స్వరూప్ అనుమానం వ్యక్తం చేశారు. స్థానిక పరివర్తన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈవీఎంలోని వివి పాడ్ స్లిప్‌లను కూడా లెక్కిం చాలని రిటర్నింగ్ అధికారులను కోరామని తెలిపారు. ఈవీఎంలలో నమోదు అయిన ఓట్లు, వివి పాడ్ స్లిప్‌లు లెక్కింపు సమానం ఉంటేనే కౌంటింగ్ సక్రమంగా జరిగిందని భావించాలన్నారు. లేకపోతే కేవలం ఈవీఎంలో నమోదైన ఓట్లనే లెక్కిస్తే వాస్తవాలు బయటకు రావన్నారు. రాష్ట్రంలో చాలా నియోజకవర్గాల్లో బార్ కోడ్ బ్లూ టూత్ ద్వారా టాంపరింగ్ జరిగిందని పలు ఆరోపణలు ఉన్నాయన్నారు. అందువల్ల పోలైన ఓట్ల వివి పాడ్ స్లిప్ లను సైతం లెక్కించాలని ఎన్నికల అధికారులను డిమాండ్ చేసారు. ఈవీఎంలో మొత్తం పోలైన ఓట్లు కౌంటింగ్ లో కూటమి అభ్యర్థులకు వచ్చిన మెజారిటీ పట్ల పలు అనుమానాలు ఉన్నాయన్నారు. ఫిర్యాదు కాపీలను కేంద్ర ఎన్నికల కార్యదర్శి, ఏపీ సీఈఓ, జిల్లా కలెక్టర్ కు పంపినట్లు తెలిపారు. మూడు రోజుల్లో చర్యలు తీసికోకపోతే హైకోర్ట్, సుప్రీంకోర్ట్ లను ఆశ్రయిస్తామని కృష్ణ స్వరూప్ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఉమ్మడి విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు బాన్న రమేష్, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు దువ్వాడ దావీదు, రాజాల నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నూతన కోర్సులు

విశాలాంధ్ర - యలమంచిలి: 2024 - 25 విద్యా సంవత్సరానికి సంబంధించి స్థానిక శ్రీ గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ జువాలజీ, బిఏ హిస్టరీ ఆనర్స్ కోర్సులకు అనుమతి లభించిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.చంద్రశేఖర్ అన్నారు. కళాశాలలో ఇప్పటివరకు బిఏ ఎకనామిక్స్, బీకాం కంప్యూటర్ అప్లికేషన్స్, బిఎస్సీ - కెమిస్ట్రీ, బొటనీ, కంప్యూటర్స్ అనే ఐదు ఆనర్స్ కోర్సులను నిర్వహిస్తున్నారని ఇప్పుడు అనుమతించిన రెండు నూతన కోర్సులతో ఆ సంఖ్య ఏడుకు చేరనుందన్నారు.

2024 - 25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఈ నెల 18 నుంచి అడ్మిషన్ల నమోదు ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. దీనికి సంబంధించి కళాశాలలో ఉచిత హెల్ప్ డెస్క్ ప్రారంభమైందని, కళాశాలలో చేరాలనుకొనే విద్యార్థులు ఈ హెల్ప్ డెస్క్ సహకారాన్ని పొందవచ్చని అన్నారు. విద్యార్థులు ఈ హెల్ప్ డెస్కను సంప్రదించి తమ వివరాలు నమోదు చేసుకుంటే వారికి అడ్మిషన్లలో ప్రాధాన్యత ఉంటుందని కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. కావున విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు.

ఘనంగా జంపెన వాసవీ మాత ఆలయ వార్షికోత్సవం

విశాలాంధ్ర - వి.మాడుగుల: మాడుగుల మండలం జంపెన గ్రామంలో శు క్రవారం ఉదయం కింతలి గాదిరాయి రూరల్ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో శ్రీ కన్యకా పరమేశ్వరి వాసవి మాత 6వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. చుట్టుపక్కల ప్రాంతాలనుండి భక్తులు తరలివచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని మాడుగుల చెందిన వేద పండితులు జరుగు బిల్లి సుబ్బారావు ఆధ్వర్యంలో ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సమరసత సేవ ఫౌండేషన్ మండల కన్వీనర్ తవ్వా సన్యాసయ్య శెట్టి ఆధ్వర్యంలో ధర్మ ప్రచారంలో భాగంగా భక్తులందరికీ శ్రీకృష్ణుడు ఫోటోతో పాటు కరపత్రాలను పంపిణీ చేశారు.

మాడుగుల అభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే బండారు

విశాలాంధ్ర - కే కోటపాడు: జిల్లాలోనే అత్యంత వెనుకబడి ఉన్న మాడుగుల నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకుంటామని స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి అన్నారు. శుక్రవారం తొలిసారిగా కే.కోటపాడులో టీడీపీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. శాసనసభ ఎన్నికల్లో భారీ మెజారిటీ అందించిన మాడుగుల ప్రజలకు పార్టీ కార్యకర్తలకు ఎప్పుడు రుణపడి ఉంటానని అన్నారు. వెనుకబడి ఉన్న మాడుగుల నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల కల్పనకు రోడ్ మ్యాప్ తయారు చేస్తున్నామన్నారు. గ్రామాలకు చిన్నచిన్న రోడ్లు వేస్తే అభివృద్ధి జరగదని, కేంద్రం నుండి నిధులు తీసుకువచ్చి భారీ ప్రాజెక్టులు ఏర్పాటు చేస్తామన్నారు. నిరుద్యోగ సమస్య పోవాలంటే ఇండస్ట్రీస్ ఏర్పాటు ఎంతో అవసరం అన్నారు. ఏ నియోజకవర్గంలో లేని సాగునీటి ప్రాజెక్టులు మాడుగులలో ఐదు ఉన్నాయి అన్నారు. వాటిని వైయస్సార్ ప్రభుత్వం పూర్తిగా గాలికి వదిలేసిందన్నారు. రైవాడ, తాచేరు, పెద్దేరు రిజర్వాయర్లు మరమ్మతులకు గురైనా పట్టించుకునే నాధుడే లేడు అన్నారు. తాచేరు నీరు వృధాగా పోతుందని అన్నారు. రిజర్వాయర్ గేట్లు మరమ్మతులు చేయడానికి కూడా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. కేంద్రం అందించిన 60 శాతం నిధులతో చేపట్టిన జల్ జీవన్ మిషన్ పూర్తిగా అవినీతిలో మునిగిపోయింది అన్నారు. ఏ గ్రామంలో చూసినా నాణ్యతలేని పైపులు ఏర్పాటు చేశారన్నారు. నీటి వసతి లేకుండా ట్యాంకులు నిర్మించకుండా గ్రామాల్లో కొళాయిలు అలంకారప్రాయంగా ఏర్పాటు చేశారని, భారీ అవినీతి జరిగిన జల్ జీవన మిషన్‌పై సీఐడీ విచారణ చేయిస్తామన్నారు. పార్టీలో కష్టపడిన ప్రతి కార్యకర్తకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. 2019కు ముందు గ్రామాల్లో పనులు చేసిన వాటికి అన్యాయంగా జగన్ ప్రభుత్వం నిధులు నిలిపివేసిందని వాటన్నింటికీ నిబంధనలు అనుసరించి తప్పకుండా నిధులు విడుదల చేస్తామ న్నారు. అంతకుముందు మండలంలో ఉన్న అన్ని గ్రామాల నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు తరలివచ్చారు. కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి

రామానాయుడు, పైలా ప్రసాదరావు, పీవీజీ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు రొంగలి మహేష్, జురెడ్డి రాము, చౌడువాడ సర్పంచ్ దాడి ఎరుకు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

200 రోజుల పని దినాలు కల్పించాలి

విశాలాంధ్ర - పరవాడ: ఉపాధి కూలీలకు 200 రోజల పనిదినాలు కల్పించి రోజు కూలి రూ.600 ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. భరణికంలో ఆయన శు క్రవారం పని ప్రదేశాన్ని పరిశీలించి ఉపాధి కూలీలతో సమావేశం అయ్యారు. సందర్భంగా గనిశెట్టి మాట్లాడుతూ కూలీలకు రోజూ ఎంత వేతనం పడుతుందో తెలుసుకునేలా పే స్లిప్పులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎండవేడి కారణంగా పని ప్రదేశంలో ఉపాధి కూలీలకు టెంట్లు వేసి ప్రభుత్వం మజ్జిగ, మంచినీరు సౌకర్యం కల్పించాలన్నారు. 30శాతం వేసవి అలవెన్స్ ఇచ్చి ఆదుకోవాలని, ప్రతి 15 రోజులకు ఒక సారి కూలి డబ్బులు ఇవ్వాలన్నారు. ఏడాదికి ప్రతి కుటుంబానికి 200 రోజుల పని దినాలు కల్పించి రోజు కూలీ రూ.600 ఇవ్వాలని ఈ సందర్భంగా గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేసారు.